**Collateral Security: (1)** Semi-Urban land and building bearing H.No. 5-113, Subhashnagar admeasuring 125 sq. Yds situated at Kalwakurthy (V) and (M), Nagarkurnool Dist. Belongs to Mr. Pola Jagadishwar Boundaries. East: 20 Feet Road, west:15 feet Road, North: HNO 5-114, South:P Malliswar House No. 5-113/1. **(2)** Semi-Urban residential open sites having plot Nos. 37 and 38 measuring 200 Sq. Yds. and 155 Sq.yds. in Sy. No. 74/AA, Balaram Nagar Colony, Kalwakurthy (V) & (M), Nagarkurnool Dist. Belongs to Mr. Pola Jagadishwar. Boundaries. East: 25 Feet Road, West: Pedda Balaswamy Land, North: Road, South: Plot No 36. **(3)** Semi-Urban land and building bearing No. 5-123 (old 11-47) constructed in 595 Sq. Yds, at subhash nagar colony , Ward no.5, (old ward no. 11) Kalwakurthy (V) & (M), Nagarkurnool Dist .Belongs to Mr. Pola Surender. Boundaries, East: Road, West: 3 Feet Sheri Sandu , North: H. No. 5-122 Abdul Khadar House, South: Road. **(4)** Semi-Urban open land bearing plot No.197 in Sy.No.76/a, 76/aa, 76/E, 76/aa/3, 76/aa. measuring 344 sq.yds at Kurumidda Road, Near Sai Balaji Function Hall, Kalwakurthy(V&M) Nagarkurnool Dist. Belongs to Mrs. Pola Yadamma. Boundaries: East: 30 Feet Road, West: Ramulu Land, North: 25 feet Road, South: plot no 198. **(5)** Semi-Urban open land bearing Plot Nos.3, 25,26,48, 49, 65, 87, 88, 140, 153, 166, 169, 176, 178/1 and 198 measuring 2693 sq.yds in Sy.No.76/a, 76/aa, 76/E, 76/aa/3, 76/aa measuring total 2693.00 sq.yds at Raghupathipet Road, Kalwakurthy(V&M) Nagarkurnool Dist . Belongs to **Mr. Pola Rama Krishna & Yadamma.**

**Boundaries: Plot No 25& 26:** East: Plot No 24, West: plot No 27 North: 25 Feet Road South: Kurmidda Road. **Plot No 198:** East: 30 Feet Road, West: Others Land, North: Plot no 197 South: **Plot no 199, Plot No 3** East: Plot No 2, West: Plot no 4, North: 25 Feet Road South: Kurmidda Road, **Plot No 48&49:** East:30 Feet Road, West: 25 Feet Road, North: plot No 62,63 South: 25 feet Road, **Plot No 65:** East: Plot No 64, West: 25 Feet Road, North: Plot No 78 South: Plot No 62, **Plot No 87&88:** East: Plot No 86&89, West: 30 Feet Road, North: 27.6 Feet Road, South: Plot No 72, **Plot No 140:** East: Plot No 141 West: 30 Feet Road, North: Plot No 147 South: Plot No 131, **Plot No 153,166,169,176&178/1 :** East:30 Feet Road West: Plot No 152,167,168,177,178, North: Others Land South: 25 Feet Road. **(6)** EM of Landed property measuring Ac 1.20 gts in sy no 619/A situated at Kalwakurthy (V) & (M), Behind M/s Sri Laxmi Venkata Narasimha Swamy Paraboiled Industry, Nagarkurnool dist Belongs to Mr. B Raghavender. Boundaries, East: Dunne Ramulu Land, west: Venkat Reddy and Ram Reddy land, North: Chakali Lingaiah Land, South: Sy No 680/1 land. **(7)** EM of Landed property measuring Ac 3.37 gts In sy no Sy.No.617/A, 618 situated at Raghupathipet Road Kalwakurthy (V) & (M), Nagarkurnool dist, belongs to Mrs. Pola Yadamma & Pola Narednder, where the rice mill is constructed. The property let out to M/S Sri Laxmi Venkata Narasimha Swamy Parboiled industry . Boundaries, East: Brungi Jangan &Kudumula Amruthamma Land, West: R&B Road, North: Akshiah & Venkaiah land, South: Kuchireddy Prabhakar Reddy Land.

1] Please note that if you fail to remit the dues with in 60 days and if Bank exercises all its rights under this Act and if the dues are not fully satisfied with the sale of proceeds of the secured assets, we shall be constrained to take appropriate legal action against you in a court of law/Debt Recovery Tribunal for recovery of the balance amount from you.

2] You are requested to note that as per Section 13(13) of the Act, on receipt of this notice you are restrained from disposing of or dealing with the above securities except in the usual course of business without the consent of the Bank. Please note any violation of this section entails serious consequences.

3] Please note that as per Section 13(8) of the said Act, you may redeem the secured assets by remitting the amount demanded above together with all costs, charges and expenses incurred us at any time before the date of publication of notice for public auction or inviting quotations or tenders from public or private treaty for transfer by way of lease, assignment or sale of the secured assets.

**Sd/-** (SURYAS MURALI MOHAN)
CHIEF MANAGER & AUTHORISED OFFICER, UNION BANK OF INDIA



ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్న లక్షలాది మంది రైతులు



రైతులకు అభివాదం చేస్తున్న ఎస్‌కెఎం నేతలు

# వెల్లివిరిసిన సంఘీభావం

- చారిత్రాత్మక రైతు ఉద్యమ తొలి వార్షికోత్సవం
- దేశమంతటా సభలు, సమావేశాలు, ఆటా పాటలతో సందడి
- వ్యవసాయ చట్టాల రద్దు కోసం ఢిల్లీ అసెంబ్లీతీర్మానం
- దేశ దేశాల్లో వేడుకలు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

చారిత్రాత్మక రైతు ఉద్యమం మొదటి వార్షికోత్సవాన్ని రైతులు ఉత్సాహంగా... ఉత్తేజంగా జరుపుకున్నారు. దేశమంతటా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, ఆట పాటలతో రైతులు సందడి చేశారు. రైతు ఉద్యమం లేవనెత్తిన డిమాండ్లలో అపరిష్కృతంగా ఉన్నవాటిని పునరుద్ఘాటించారు. రహదారుల దిగ్బంధం, భారీ ప్రదర్శనలు, ట్రాక్టర్ మార్చ్‌లు, ఎడ్ల బళ్ల కవాతులు నిర్వహించారు. ఢిల్లీ సరిహద్దుల్లోని రైతు ఉద్యమ శిబిరాల్లో సంఘీభావం వెల్లివిరిసింది. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రైతులకు సంఘీభావంగా ఇతర దేశాల్లోను పలు కార్యక్రమాలు నిర్వహించారు.రైతులే కాదు, కార్మికులు, యువకులు, మహిళలు, విద్యార్థులు, సామాన్య పౌరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రైతుల పోరాటం చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టంగా చిరస్థాయిగా నిలిచిపోతుందని సంయుక్త కిసాన్ మోర్చా పేర్కొంది. రైతుల డిమాండ్లన్నీ నెరవేరే వరకు పోరాటం కొనసాగించాలన్న సంకల్పాన్ని అది వ్యక్తం చేసింది.

**ఢిల్లీ సరిహద్దుల్లో రైతు శిబిరాలు కిటకిట**

శుక్రవారం రైతులతో ఢిల్లీలో రైతు ఉద్యమ శిబిరాలు (మోర్చాలు) కిటకిటలాడాయి. ఇసుకేస్తే రాలనంతగా జనం తరలివచ్చారు. సింఘూ, ఘాజీపూర్, షాజహాన్‌పూర్, టిక్రీ అన్ని చోట్ల ఇదే పరిస్థితి. ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన కార్యక్రమాలకు ఎస్‌కెఎం నేతలు హన్నన్ మొల్లా, రాకేష్ తికాయత్, అశోక్ దావలే, యోగేంద్ర యాదవ్, మేధా పాట్కర్, ఆశిష్ మిట్టల్, డిపి సింగ్ తదితరులు పాల్గొన్నారు. సింఘూ సరిహద్దు వద్ద ఎస్‌కెఎం నేతలు దర్శన్ పాల్, బల్బీర్ సింగ్ రాజేవాలా, కృష్ణ ప్రసాద్, ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం దావలే, ఎన్ఎఫ్ఐడబ్ల్యు నేత అనీరాజా తదితరులు పాల్గొన్నారు. టిక్రీ సరిహద్దు వద్ద జోగిందర్ సింగ్ ఉగ్రహాన్ తదితరులు పాల్గొన్నారు. షాజహాన్‌పూర్ సరిహద్దు వద్ద అమ్రారామ్ తదితరులు పాల్గొన్నారు. అన్ని ఉద్యమ శిబిరాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పంజాబ్‌కు చెందిన ప్రముఖ గాయకులు పాటలతో ఉర్రూతలుగించారు.

**దేశవ్యాప్తంగా కదంతొక్కిన రైతులు**

వివిధ రాష్ట్రాల రాజధానుల్లోనూ, జిల్లా ప్రధాన కేంద్రాల్లోనూ రైతులు కదంతొక్కారు. వీరికి సంఘీభావంగా వివిధ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా సంఘాలు, ఇతర సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. కర్ణాటకలో బెంగళూరు, శ్రీరంగపట్నం, చిక్‌బల్లాపూర్, బెల్గాం, విజయపుర, భాగేవాడిలో రైతులు, కార్మికులు చక్కా జామ్‌లు నిర్వహించి రహదారులను దిగ్బంధించారు. చిక్‌బల్లాపూర్‌లో వాహన ర్యాలీ నిర్వహించారు. కర్ణాటకలోని మైసూరు, కోలార్, దేవణగెరెలోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. పశ్చిమ బెంగాల్‌లో ధర్మతల్లా, కోల్‌కతాలో భారీ ర్యాలీ జరిగింది. ధర్మతల్లా నుండి సీల్దా స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. బీహార్‌లోని పాట్నాలో బుద్ధ స్మృతి పార్కు నుంచి కలెక్టరేట్ వరకు రైతులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు.. చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ, తమిళనాడు, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో సభలు, సమావేశాలు జరిగాయి.

**దేశదేశాల్లో సంఘీభావం, ప్రదర్శనలు**

రైతు ఉద్యమాన్ని అభినందిస్తూ దేశ దేశాల నుంచి సంఘీభావ సందేశాలు వచ్చాయి. "భారత రైతులు తమ ఉద్యమంతో ప్రపంచానికి గొప్ప ప్రేరణనిచ్చారు. కార్మిక వర్గం, రైతాంగం ఐక్యంగా పోరాడితే సాధించలేనిది ఏదీ ఉండదని నిరూపించారు. ఏడాది పాటు జరిగిన ఈ ఆందోళనలు కార్మిక సంఘాలు, ఇతర సామాజిక ఉద్యమాలు భాగస్వామ్యమయ్యాయి. గ్రామీణ సమాజాల మధ్య సంఘీభావం, మత సామరస్యం, ఐక్యత స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందించింది" అని ఆ సందేశాల్లో పేర్కొన్నారు. బ్రిటిష్ కొలంబియాలో "ఢిల్లీ చలో స్లీప్ అవుట్" కార్యక్రమం జరిగింది. లండన్‌లో భారత దౌత్య కార్యాలయం ముందు కిసాన్ ప్రదర్శన జరిగింది. శనివారం నాడు కూడా అక్కడ ప్రదర్శన జరుగుతుంది. లెచ్‌వర్త్ సిటీలో 'కిసాన్ స్లీప్ అవుట్', న్యూయార్క్‌లో మహా కిసాన్ విక్టరీ కారు ర్యాలీ నిర్వహించనున్నారు. డిసెంబర్ 4న కాలిఫోర్నియాలో కారు, ట్రక్ ర్యాలీ, 5న కాలిఫోర్నియాలో సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు ఉద్యమానికి దాదాపు 80 అంతర్జాతీయ సంస్థలు మద్దతు తెలిపాయి.

# దాడుల నుంచి న్యాయవ్యవస్థను కాపాడుకోవాలి : సిజెఐ

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

దాడుల నుంచి న్యాయ వ్యవస్థను కాపాడుకోవాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దురుద్దేశపూరిత, లక్షిత దాడుల నుంచి న్యాయవ్యవస్థను కాపాడాలని న్యాయవాదులను కోరారు. చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు, ప్రత్యేకించి కేంద్ర ఏజెన్సీలు ఇటువంటి హానికరమైన దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని, కేంద్ర న్యాయ సంస్థలను, న్యాయమూర్తులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించేలా సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. జడ్జిల, అధికారుల ఖాళీల భర్తీ, మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కల్పించడం ద్వారా కేసులు సత్వరం పరిష్కరించేందుకు సహకరించాలని చెప్పారు.



న్యాయవ్యవస్థ ఇప్పటికీ వలసవాద స్వభావం కలిగి ఉందని, భారతీయీకరణ జరగాలని చెప్పారు. ప్రేరేపిత, లక్షిత దాడుల నుంచి న్యాయ వ్యవస్థను కాపాడాలని న్యాయవాదులకు సూచించారు. "స్వాతంత్ర్య సమరానికి ఎంతో సహకరించి, రాజ్యాంగం రూపొందించడంలో భాగస్వామ్యమైన లీగల్ కమ్యూనిటీలో భాగం కావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీ, అంబేద్కర్, నెహ్రూ, లాలాలజపతి రాయ్, సర్దార్ పటేల్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌లను ఎవరూ మరిచిపోరు అని ఆయన పేర్కొన్నారు. ప్రజలను విద్యావంతుల్ని చేయడంలో న్యాయవాదుల పాత్ర గురించి, ప్రజలకు అవగాహన కల్పించడం న్యాయవాదుల బాధ్యతగా గుర్తు చేశారు. న్యాయ వాదులకు సామాజిక బాధ్యత ఉండాలని, సమాజానికి మార్గదర్శకులుగా వ్యవహరించాలని అన్నారు.

ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారిస్తున్న హైకోర్టులు, ట్రిబ్యునల్‌లు, ఇతర వ్యాజ్యాలను విచారించాలంటే నాలుగు అప్పీలు కోర్టులను ఏర్పాటు చేయాలని, ఒక్కో దానికి 15 మంది న్యాయమూర్తులను నియమించాలని అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ కోరారు.

**మనతోపాటే స్వాతంత్ర్యం పొందిన దేశాలు మనకంటే చాలా ముందున్నాయి: ప్రధాని**

దేశం పేదరికం, ఆకలి, వ్యాధులతో బాధపడు తోందని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగం ఎప్పుడూ సహాయపడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వందల ఏళ్ల పరాధీనత భారతదేశాన్ని అనేక సమస్యలలోకి నెట్టిందని అన్నారు. భారతదేశంతో సమానంగా స్వతంత్రం పొందిన ఇతర దేశాలతో పోల్చినప్పుడు, అవి నేడు మనకంటే చాలా ముందున్నాయని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానంతరం దశాబ్దాల తరువాత కూడా దేశంలోని చాలా మంది ప్రజలు బహిష్కరణకు గురికావలసి వచ్చిందని అన్నారు

## ప్రతిపక్షం లేకపోతే
# ప్రజాస్వామ్యం ఎందుకూ కొరగాదు

- రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్రపతి కోవింద్
- కుటుంబ పార్టీలతో దేశం సంక్షోభం వైపు : ప్రధాని
- వామపక్షాలు సహా 14 ప్రతిపక్షాలు గైర్హాజరు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

"ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అత్యంత ముఖ్యం. సమర్థవంతమైన ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్యం దేనికీ పనికిరాదు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ పౌరుల ప్రయోజనాల దృష్ట్యా కలిసి పని చేయాలి. రాజ్యాంగ నిర్మాతలు దీనిని ఊహించారు. ఇది దేశ నిర్మాణానికి కూడా అవసరం" అని రాజ్యాంగ దినోత్సవ సభలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగం బలంతో దేశ అభివృద్ధి ప్రయాణం పురోగమిస్తోందని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో మహిళల కృషి అపూర్వమని పేర్కొన్నారు. శుక్రవారం నాడిక్కడ పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. మోడీ సర్కార్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతుందని విమర్శిస్తూ కాంగ్రెస్, డిఎంకె, సిపిఎం, సిపిఐ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన, ఎన్‌సిపి, ఐయుఎంఎల్, ఎస్‌పి, ఆర్‌ఎస్‌పిసహా 14 ప్రతిపక్ష పార్టీలు ఈ వేడుకల్లో పాల్గొనలేదు. తొలుత రాష్ట్రపతి సభ్యులందరి చేత రాజ్యాంగ ప్రవేశిక చదివించారు. రాజ్యాంగ సభ చర్చల డిజిటల్ వెర్షన్, రాజ్యాంగం కాలిగ్రాఫ్ కాపీ డిజిటల్ వెర్షన్, అన్ని సవరణలు పొందుపరుస్తూ నవీకరించిన రాజ్యాంగ ప్రతిని ఆయన విడుదల చేశారు. 'రాజ్యాంగ ప్రజాస్వామ్యంపై ఆన్‌లైన్ క్విజ్'ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ 'భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు కానీ ప్రజాసేవ నిజమైన లక్ష్యానికి విఘాతం కలిగించేంతగా ఉండకూడదు. ప్రజా శ్రేయస్సు కోసం మంచి పనులు చేయడంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు పోటీ పడాలి. అప్పుడే అది ఆరోగ్యకరమైన పోటీగా పరిగణించబడుతుంది. పార్లమెంట్‌లో పోటీతో అయోమయం చేయకూడదు. పార్లమెంటు 'ప్రజాస్వామ్య దేవాలయం' అని నమ్ముతాం. కాబట్టి, ప్రతి ఎంపి ఈ దేవాలయంలో తమను తాము నిర్వహించడం బాధ్యతగా మారుతుంది" అని అన్నారు. 'స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్ల మనం స్వేచ్ఛా గాలిని పీల్చడం సాధ్యమైంది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలు రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరచబడ్డాయి. మన దైనందిన జీవితంలో ఆ గొప్ప జాతీయ ఆదర్శాలను అనుసరించడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి." అని అన్నారు.

**కుటుంబ పార్టీలతో దేశం సంక్షోభం వైపు : ప్రధాని**

కుటుంబ పార్టీలతో దేశం సంక్షోభం వైపు పయనిస్తోందని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై విశ్వాసం ఉన్న వారికి ఆందోళన కలిగించే విషయమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. దోషులుగా తేలిన అవినీతిపరులను కీర్తించే ధోరణి మానుకోవాలని అన్నారు. ఒక పార్టీని ఒకే కుటుంబం తరతరాలుగా నడుపుతున్నప్పుడు సమస్యలు తలెత్తుతాయని అన్నారు. పార్టీలు ప్రజాస్వామ్య లక్షణాన్ని కోల్పోతే రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. ప్రజాస్వామ్య స్వభావాన్ని కోల్పోయిన పార్టీలు ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలవని ప్రశ్నించారు. "రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషిని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. జనవరి 26న రిపబ్లిక్ డే వలే, నవంబర్ 26న 'రాజ్యాంగ దినోత్సవం' కూడా ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది" అని అన్నారు. మన మార్గం సరైనదా? కాదా? అని నిరంతరం అంచనా వేసుకునేందుకు ఏటా రాజ్యాంగ దినోత్సవం జరుపుకో వాలని పేర్కొన్నారు. 2008 నవంబర్ 26న ముంబయి ఉగ్రవాద దాడుల అమరవీరులకు నివాళులర్పించారు.

**ప్రజల తీర్పును చట్టసభలు గౌరవించాలి : ఉపరాష్ట్రపతి వెంకయ్య**

ప్రజల తీర్పును చట్టసభలు గౌరవించాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. బిల్లులను తగినంతగా పరిశీలించకపోవడం వల్ల అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి, నిబంధనలకు కచ్చితంగా కట్టుబడి ఉండాలని కోరారు. రాజ్యాంగం ఆధునిక భగవద్గీత వంటిదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. రాజ్యసభ, లోక్‌సభ ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, అధిర్ రంజన్ చౌదరి వేదికపై కూర్చునేందుకు సీట్లు కేటాయించామని, సీట్లు కేటాయించలేదన్న వారి ఆరోపణలు వాస్తవం కాదన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ విప్ మాణికం ఠాగూర్ మీడియాతో మాట్లాడుతూ బిజెపి నేతత్వంలోని ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం పాలించడం లేదని, ప్రచారం కోసమే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని చెబుతున్నారని విమర్శించారు.

ఫారం - బి
బహిరంగ ప్రకటన
(రెగ్యులేషన్ 12 ఆఫ్ ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 క్రింద)
కొల్లా ఇన్నోవేటివ్స్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్స్ శ్రద్ధ కొరకు

| క్ర. సం | సంబంధిత వివరాలు | వివరాలు |
|---|---|---|
| 1. | కార్పోరేట్ రుణగ్రస్తుని పేరు | కొల్లా ఇన్నోవేటివ్స్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క విలీనం తేది | 05/04/2005 |
| 3. | అధికారం కార్పోరేట్ రుణగ్రస్తుడు క్రింద విలీనం/ నమోదు చేయబడింది | RoC-Vijayawada |
| 4. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క కార్పోరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటీ నంబర్ | U74200AP2005PTC045815 |
| 5. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) యొక్క చిరునామా | 10-1-38/ఎ, 1వ అంతస్తు, వాల్తేరు అప్ ల్యాండ్స్ విశాఖపట్నం ఆంధ్ర |
| 6. | దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేయు తేది | 25.11.2021 |
| 7. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క లిక్విడేషన్ మొదలయ్యే తేది | 26.11.2021 (లిక్విడేషన్ మొదలవుట కొరకు గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి వారి ద్వారా జారీచేసిన ఆర్డర్ తేది) |
| 8. | లిక్విడేటర్ పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, టెలిఫోన్ నంబర్, నమోదు సంఖ్య | సత్యనారాయణ వీర వెంకట చేబ్రోలు IBBI/IPA-003/IPA-ICAI-N-00224/2019-2020/12677 |
| 9. | బోర్డ్‌తో నమోదుకాబడిన లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ | ఫ్లాట్ నం.201, చందన రెసిడెన్సీ ఎంఐజి 512 మరియు 513, టెంపుల్ బస్టాప్ దగ్గర, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, తెలంగాణ. ఇ-మెయిల్: chvvsniob@yahoo.co.in |
| 10. | లిక్విడేటర్‌తో అనురూప్యత కొరకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్ | ఫ్లాట్ నం.201, చందన రెసిడెన్సీ ఎంఐజి 512 మరియు 513, టెంపుల్ బస్టాప్ దగ్గర, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, తెలంగాణ. ఇ-మెయిల్: chvvsniob@yahoo.co.in |
| 11. | దావాలు దాఖలు చేయుటకు చివరి తేది | 26.12.2021 |

ఇందుమూలంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ వారు నోటీసు ఇవ్వడమేమనగా 26.11.2021న కొల్లా ఇన్నోవేటివ్స్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క లిక్విడేషన్ మొదలవ్వాలని ఆదేశించింది..
ఐటం నం.10 ఎదురుగా పేర్కొన్న చిరునామా వద్ద లిక్విడేటర్‌కు 26.12.2021న లేదా ఆలోపు రుజువుతో వారి దావాలు దాఖలు చేయుటకు కొల్లా ఇన్నోవేటివ్స్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ స్టేక్‌హోల్డర్స్‌ను ఇక్కడ పిలువడమైనది. ఆర్థిక రుణదాతలు కేవలం ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో వారి దావాలు దాఖలు చేయాలి. అన్ని ఇతర రుణదాతలు క్లెయిమ్‌లను వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో సమర్పించవచ్చు. దావాల యొక్క అసత్యపు లేదా తప్పుదారి పట్టించే రుజువులు దాఖలు చేస్తే జరిమానాలు విధించబడతాయి.

తేది: 26.11.2021
ప్రదేశం: హైదరాబాద్
సత్యనారాయణ వీర వెంకట చేబ్రోలు
ఐబిబిఐ/ఐపిఎ-003/ఐపిఎ-ఐసిఎఐ-ఎన్-00224/2019-2020/1267
లిక్విడేటర్- కొల్ల ఇన్నోవేటివ్స్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్

రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండర్ నోటీసు
కోటింగ్ నం: అర్‌పివైపి/ఎస్ఇఆర్/21-22/133
1. ఎన్‌డి(వి) సిఓవై విభాగం ప్రెసిడెంట్స్ ఫ్లీట్ రివ్యూ (14-22 ఫిబ్రవరి 22) మరియు మిలన్ (24-28 ఫిబ్రవరి 22) సమయంలో లంగర్‌వేసే వద్ద ఓడలకు వాటార్ సర్వీసుల ఏర్పాట్లకు 250-300 టన్నుల సామర్థ్యం గల సెల్ఫ్ ప్రొపెల్లడ్ వాటర్ బర్జెస్ అద్దె కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్లీ సీల్డు టెండర్‌లు కోరడమైనది.
2. ఇ-టెండర్ డాక్యుమెంట్‌లు వెబ్‌సైట్ "WWW.DEFPROC.GOV.IN" నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
3. ప్రీ-బిడ్ సమావేశం: సిఓవై విభాగం వద్ద 08 డిసెంబర్ 21/1030 గం.లు. బిడ్డర్‌లు వారి ప్రతినిధులకు, నిర్ణీత సమయం మరియు తేది పై ప్రీ-బిడ్ సమావేశానికి హాజరగుటకు వ్రాత పూర్వకంగా అధీకృతంగా బదులుగా అవసరం. " అర్హతకు ఖచ్చితంగా ఎదావిధిగా హజరుకావాలి, హాజరుకాలేకపోతే ప్రీ బిడ్ సమావేశం బిడ్డింగ్ కొరకు అనర్హతగా ప్రకటించబడుతుంది".
4. ఆన్‌లైన్ డిపిపి పోర్టల్ ద్వారా బిడ్‌లు డిపాజిట్‌కు చివరి తేది మరియు సమయం 18 డిసెంబర్ 21.
డిజిఎం (అర్‌పి)
davp 10702/11/0064/2122

# త్రిపుర మున్సిపోల్స్‌లో బిజెపి అక్రమాలు

- రిగ్గింగ్ జరిగిన చోట రీపోలింగ్ జరిపించాలి
- సిపిఎం పొలిట్‌బ్యూరో డిమాండ్

**అగర్తలా :** ఈ నెల 25న అగర్తలా మున్సిపల్ కార్పొరేషన్‌కు మరో 19 మున్సిపాల్టీలకు నిర్వహించిన ఎన్నికలను పాలక బిజెపి పూర్తిగా ప్రహసనంగా మార్చేసిందని సిపిఎం పొలిట్‌బ్యూరో విమర్శించింది. పోలింగ్ రోజుకు ముందు, అగర్తలా, ఇతర పట్టణాల్లో బిజెపి గూండాలు సిపిఎం అభ్యర్థుల, పోలింగ్ ఏజెంట్లు, స్థానిక నేతల ఇళ్ళకు వెళ్లి బెదిరించారు. పోలింగ్ రోజున బయటకు వస్తే మీపై భౌతికదాడులు చేస్తామని, మీ కుటుంబాలను ఇళ్ల నుంచి గెంటివేస్తామని హూంకరించారు. పోలింగ్ రోజున, అగర్తలా, ధర్మానగర్, ఖోవై, బెలోనియా, మేలాఘర్‌ల్లో బిజెపి గూండాలు పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకుని రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. చాలాచోట్ల ఓటర్లను అడ్డుకున్నారు. అగర్తలా పట్టణంలో, వామపక్షాల పోలింగ్ ఏజెంట్లను చావబాదారు. చాలామందిని బూత్‌ల నుండి బయటకు పంపేశారు పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే చాలా బూత్‌లను వారు ఆక్రమించారు. ఓటింగ్ జరగకుండా ప్రజల్ని అడ్డుకున్నారు. అంతకుముందు, ఏడు మున్సిపాలిటీల్లో ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారు. ఫలితంగా, నామినేషన్ల ఉపసంహరణ తర్వాత, బిజెపి అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

ఎన్నికల ప్రక్రియ సాఫీగా సాగేలా చూసేందుకు కేంద్ర పోలీసు బలగాలను తగినంతగా మోహరించాలని సుప్రీం కోర్టు ఆదేశాలున్నా, ఎన్నికల వ్యవస్థపైన, ప్రజాస్వామ్యంపైన, ఓటు హక్కుపైన నిర్లజ్జగా ఈ దాడులు జరిగాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను బిజెపి రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఎన్నికల రిగ్గింగ్ జరుగుతుంటే పోలీసులు, కేంద్ర పోలీసు బలగాలు మౌన ప్రేక్షక పాత్ర పోషించాయని




అగర్తలలో పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం కార్యకర్తలు

వ్యాఖ్యానించింది. అగర్తలా మున్సిపల్ కార్పొరేషన్, ధర్మానగర్, ఖోవై, బెలోనియా, మేలాఘర్ మున్సిపల్ కౌన్సిళ్ళకు ఎన్నికలను రద్దు చేయాలని త్రిపుర వామపక్ష సంఘటన డిమాండ్ చేసింది. దానితో పాటు, నగర పంచాయితీలైన పానిసాగర్, సబ్‌రూమ్, సోనామురా, కుమార్‌ఘాట్, అమర్‌పూర్, ఇతర పట్టణ సంస్థల్లో పలువార్డుల్లో రీ పోలింగ్ జరపాలని డిమాండ్ చేసింది. వామపక్ష సంఘటన చేసిన డిమాండ్‌ను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూసేందుకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకున్నందున, ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, త్రిపురలో పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు అది చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో కోరింది.

**యథేచ్ఛగా కాషాయ హింసాకాండ**

త్రిపురలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి కొనసాగుతున్న రాజకీయ హింసాకాండ తాజాగా జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్రరూపం దాల్చింది. ఈ ఎన్నికలను సక్రమంగా నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను త్రిపురలోని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కింది. అనేక పోలింగ్ బూత్‌లలో ఓటర్లను భయబ్రాంతులకు గురిచేస్తూ, బూత్‌లను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ గూండాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులను, ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల నుంచి భౌతిక దాడులు చేస్తూ బలవంతంగా గెంటివేశారు.పోలింగ్ రోజున బిజెపి గూండాలు రెచ్చిపోయారు. పోలింగ్ సక్రమంగా జరగకుండా భౌతికదాడులు చేశారు.

**సుప్రీంకోర్టులో టిఎంసి పిటిషన్**

తృణమూల్ కాంగ్రెస్ సుప్రీంకోర్టును శుక్రవారం ఆశ్రయించింది. ఓట్ల లెక్కింపు, ఫలితాలను వాయిదా వేయాలని, భారీఎత్తున చోటుచేసుకున్న హింసాకాండపై కోర్టు నేతృత్వంలోని ప్యానెల్‌తో విచారణ జరిపించాలని రెండు వేర్వేరు పిటీషన్లను దాఖలు చేసింది. విచారణను శనివారం కూడా కోర్టు కొనసాగించనుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఆదివారం కౌంటింగ్ జరగాల్సిఉంది.

# నకిలీ ఎన్‌కౌంటర్‌పై స్వతంత్ర విచారణ జరిపించండి

## యుపి సిఎంకు బృందాకరత్ లేఖ

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన నకిలీ ఎన్‌కౌంటర్‌పై న్యాయపరమైన స్వతంత్ర విచారణ జరిపించాలని, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఒ)పై హత్యాయత్నం, సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, పార్టీ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెకె తివారీ లేఖ రాశారు. ఘజియాబాద్ జిల్లా లోని పట్టణంలో ఈ నెల 11న ఏడుగురు ముస్లిం యువకుల మోకాళ్ల కింద భాగంలో పోలీసులు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి, జైలులో పెట్టారు. ఆ యువకులు ఎస్‌హెచ్‌ఓపై హత్యాయత్నం చేశారని కట్టుకథలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యుడైన ఎస్‌హెచ్‌ఒను బదిలీ చేశారని, తన బదిలీపై ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా స్థానిక ఎమ్మెల్యే నందకిషోర్ గుర్జార్ వ్యాఖ్యలు చేశారని, అతనిపైనా ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల దౌర్జన్యానికి గురైన వారంతా ముస్లింలేనని, రోజువారీ వేతన కార్మికులని, బాధితులకు పశువులను వధించే వ్యాపారంతో ఎలాంటి సంబంధం లేదని తమ విచారణలో వెల్లడిందని సిపిఎం నాయకులు లేఖలో పేర్కొన్నారు. వారికి సరైన వైద్యం కూడా అందించలేదని, ఒకరికి హైర్‌లైన్ ఫ్రాక్చర్ కూడా ఉందని, వారందరికీ పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని కోరారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించడానికి వారిని బలిపశువులను చేశారని విమర్శించారు. ఆ యువకులంతా నిరుపేద కుటుంబాల వారని, న్యాయవాదిని నియమించుకునే స్థోమత కూడా లేదని తెలిపారు. 'ఈ ఘటనలో ఎలాంటి పరిష్కారం జరిగే అవకాశం లేదని మాకు తెలుసు, అయినప్పటికీ బాధితులకు న్యాయం జరిగేలా మీరు చర్య తీసుకోవాలని అభ్యర్థనతో ఈ వాస్తవాలను మీ దష్టికి తీసుకురావడం మా కర్తవ్యం' అని లేఖలో తెలిపారు.

# దక్షిణాఫ్రికాలో కొత్త వేరియంట్!

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. ఇది వెనువెంటనే పరివర్తనం చెందుతున్నందున దీనిపై తదుపరి అధ్యయనాలు అవసరమవుతాయని పేర్కొంది. కొత్త వేరియంట్ ప్రభావం, తీరుతెన్నులు తెలుసుకోవడానికి మరికొంత సమయం అవసరమని డబ్ల్యుహెచ్‌ఓ భావిస్తోంది. ఇప్పటివరకు దీని బారిన పడిన వారిలో రెండు డోసులు వ్యాక్సిన్లు తీసుకున్న వారు కూడా వున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం డబ్ల్యుహెచ్‌ఓ సలహాదారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఈ వేరియంట్‌కి సంబంధించి వందకు పైగా పూర్తి జన్యు పరివర్తనలు అందుబాటులో వున్నాయన్నారు.

**సరిహద్దులు మూసివేత**

దక్షిణాఫ్రికాలో కొత్త వేరియంట్‌ను కనుగొనడంతో చాలా దేశాలు తమ ప్రయాణ ఆంక్షలను మరింత కట్టుదిట్టం చేశాయి. దక్షిణాఫ్రికా, ఆ చుట్టుపక్కల దేశాల నుంచి వచ్చే విమానాలను నిషేధించి, కఠినమైన క్వారంటైన్ చర్యలను తీసుకున్న దేశాల్లో బ్రిటన్, సింగపూర్, జపాన్ ఉన్నాయి. మొత్తంగా ఆ ప్రాంతం నుండే విమానాలను నిషేధించాలని యురోపియన్ యూనియన్ భావిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్
విద్యుత్ సౌధా: విజయవాడ
APGENCO
నిట్.నం: 610000888/ఏపిజెన్‌కో/2021
ఏపిజెన్‌కో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా "గ్రైండింగ్ రోల్స్ మరియు బుల్ రింగ్ సెగ్మెంట్స్ ఇతరత్రములు, Dr.NTTPS-I & IV యొక్క XRP-783 & 1003 బౌల్ మిల్స్ మరియు RTPP-II, III & IV యొక్క XRP-883 & 1043 బౌల్ మిల్స్ సరిపోయేవి తయారుచేయుట & సరఫరా" పని కొరకు ఏపిజెన్‌కో వారు బహిరంగ టెండర్ కోరడమైనది. పని అంచనా విలువ: రూ.1,58,70,370/- బిడ్ షెడ్యూల్ అందుబాటు తేది & సమయం: 25.11.2021 నుండి. బిడ్ దాఖలు ముగింపు తేది&సమయం: 17.12.2021న మ.12:00 గం.లు.
తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.apgenco.gov.in లేదా https://etender.apgenco.gov.in చూడవచ్చు.

Chola
Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 1వ అంతస్తు, డేర్ హౌస్,నెం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001.
బ్రాంచ్ ఆఫీసు: దిగువ అంతస్తు, అక్షయ అమితీ, డోర్ నం.50-57-2, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530002.
సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
మీకు, దిగువ రుణగ్రహీతకు/తనఖాదారుకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద కంపెనీ మీకు వ్యతిరేకంగా చర్యలను ప్రారంభించిందని మరియు రిజిస్టర్డ్ పోస్ట్ అక్ ద్వారా మీకు పంపిన చట్టం యొక్క 13 (2) కింద నోటీసు. రుణగ్రహీత/లు చెల్లించాల్సిన అవసరం లేదు. అందువల్ల, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతో ఆ ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని నోటీసు తీసుకొని చెల్లించాలని మీరు పిలుపునిచ్చారు, బకాయి చెల్లించడంలో మీరు విఫలమైతే కింద తన హక్కును ఉపయోగించడం ద్వారా కంపెనీ మీకు వ్యతిరేకంగా ముందుకు సాగుతుంది. వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడానికి క్రింద పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడం ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4). ఈ నోటీసు సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర పరిహారాలకు పక్షపాతం లేకుండా మీకు సంబోధించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

| రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | లోన్ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|
| లోన్ అకౌంట్ నెం. X0HEVIZ00002947079. 1. సారల సూరిశెట్టి, డో.నం.31-18-62, వెంకటేశ్వర మెట్ట, అల్లిపురం, వాల్తేరు ఆర్.ఎస్., విశాఖపట్నం-530004. 2) దేవి రాంప్రసాద్ సూరిశెట్టి, డో.నం.31-18-62, వెంకటేశ్వర మెట్ట, అల్లిపురం, వాల్తేరు ఆర్.ఎస్., విశాఖపట్నం-530004. 3) ఎస్‌కెఎంఎల్ రిఫ్రిజిరేషన్ వర్క్ షాప్, డో.నం.31-33-55, నీలమ్మవేపచెట్టు దగ్గర అల్లిపురం, విశాఖపట్నం-530004. | Rs. 25,00,000 | 18.08.2021 & దానిపిమ్మట తదుపరి వడ్డీతో 18.08.2021 నాటికి 26,00,764.71 | వెంకటేశ్వర మెట్ట, జివిఎంసి విశాఖపట్నం జిల్లా పరిధిలలోపట ఉన్నటువంటి జివిఎంసి విశాఖపట్నం జిల్లా అల్లిపురం యొక్క పరిధిలలోపట వెంకటేశ్వర మెట్టలో ఉన్నటువంటి అల్లిపురం వార్డ్ యొక్క టి.ఎస్.నం.1441 ద్వారా కవర్‌చేయబడిన సంబంధిత డో నం.31-18-62, పాత అసెస్‌మెంట్ నం.16610, కొత్త అసెస్‌మెంట్ నం.1086185425 మరియు సంబంధిత డో నం.31-18-62/ఎ, పాత అసెస్‌మెంట్ నం.10000 1/10297, కొత్త అసెస్‌మెంట్ నం.1086188218 గల 900 చఅడుగుల తూర్పు పక్క భాగం, పశ్చిమ భాగం 600 చ.అడుగులు గల 300 చ.అడుగుల కొలతల దిగువ అంతస్తు యొక్క దక్షిణ భాగంతో కలిపి 200 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్ల మొత్తంలో 100 చ.గజాల విస్తీర్ణంలో విడగొట్టని మరియు సూచించని స్థలం, హద్దులు తూర్పు: అడరి సూర్యనారాయణ ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్ ఆ తరుఅత దాబా హౌజ్ పొలమరశెట్టి విశ్వనాథం ఆస్తి, పడమర: దాడి సూర్యకాంతం యొక్క దాబా హౌజ్, ఉత్తరం: మున్సిపల్ రోడ్. |

తేది : 27-11-2021
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్